అంతర్జాతీయ వాణిజ్య అభివృద్ధికి తోడ్పడాలని, ఆఫ్రికాలో కరువు నివారణకు సహాయ పడాలని శ్రీ క్యుయెల్లార్ కోరారు.

శ్రీ క్యుయెల్లార్ ప్రస్తుతంయుగోస్లావియాలో పర్యటిస్తున్నారు. బ్రిటన్, ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ, ఇటలీ, కెనడా, జపాన్, అమెరికా దేశాల నాయకులకు ఆయన బుధవారం నాడు ఒక లేఖ వ్రాశారు.

ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోపెక్కు దేశాలుఅంతర్జాతీయ ద్రవ్యనిధి నుండి రుణాలు పొందడానికివలసిన వైన కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అందు వల్ల ప్రజల జీవనాధారం గురుపు తున్నారని శ్రీ క్యూయెల్లార్ పేర్కొన్నారు.

ఆహారం సరఫరా వ్యవసాయ రంగానికి సహాయం వంటి అత్యవసర కార్యక్రమాలకు పెట్టుబడులు పెట్టడం దేశాలు తోడ్పడాలని ఆఫ్రికా దేశాలు కరువు వల్ల తీవ్ర పరిస్థితి ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు.

మూడు రోజుల పర్యటన దేశాల ఆర్థిక మంత్రి గురువారం నాడు లండన్‌లో ప్రారంభమవుతుంది.

ఇదిలా వుండగా లాటిన్, అమెరికా దేశాల ఋణ సమస్యలపై ఆర్థిక సభ నిర్ణయంచేయాలని అర్జెంటీనా, బ్రెజిల్ కొలంబియా, ఈక్వెడార్, మెక్సికో, పెరు, వెనిజులా దేశాల అధ్యక్షులు కోరారు.

'కొబ్బరి నీటితో పాదాలు కడుగడం అనాగరిక చర్య'

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విశాఖపట్నం, జూన్ 8: మంగళవారం సబలకి విశాఖపట్నం పర్యటన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు పాదాన్ని 100 కొబ్బరికాయల నీటితో ఆయన పాదాలు కడగడం పట్ల ఆనాగరిక చర్య, అని మేయర్ డెమోక్రాటిక్‌పార్టీ (విశాఖపట్నం) అధ్యక్షుడు శ్రీ అల్లూరి సీతారామరాజు తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రుల ఆత్మగౌరవం కోసం పాటుపడుతున్నట్లు, చెప్పుకు తిరుగుతున్న శ్రీ రామారావు ఇటువంటి పాదపూజలకి అంగీకరించి పార్టీ సభ్యుల ఆత్మగౌరవాన్ని పరిహసించడం గర్హించదగ్గ చర్య అని, శ్రీ రాజు అన్నారు. సమాజంలో పెద్దవారికి అంగీకరించని నేటి ప్రజలు సామాన్య వ్యక్తి పాదపూజకి ఏలా అంగీకరిస్తారా? అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఉంటూ, ఇప్పుడు ప్రధాని పదవి ఆశిస్తున్న శ్రీ రామారావు ప్రజల ఆత్మగౌరవానికి భంగం కలిగించే కార్యక్రమాలకు ప్రోత్సహించడం [illegible] శ్రీ రాజు [illegible].

శ్రీ పద్మావతీ మహిళా హిందూ కళాశాల
మచిలీపట్నం

ఈ దిగువ వివరించిన ఉద్యోగములకు 15 రోజుల లోగా మహిళా అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. (డి.ఓ.ఎం.ఎస్ 905, ఎడ్యుకేషన్ అన్ 21—9—1976.)

1. పి. ఇడి కోర్సులు టీచర్లు :— ఎడ్యుకేషను, సైకాలజీ, ఇంగ్లీషు,తెలుగు, సోషల్ స్టడీస్, బయోలాజికల్ సైన్సు. తత్ఫలితంలో రెండు సెమ్యాలు జాతివారికి, ఒకటి బి.సి. —వీరికి ఆరుగురికి కాంపోజిట్‌కూడా గలవు.

అర్హతలు :— ఎడ్యుకేషనులు వీడైనా పోషలు సైన్సు లోనూ, సైకాలజీ సైకాలజీ లోనూ మేథడాలజీకు అయినా మేథడు సబ్జెక్టులలోనూ ఎం. వీ. లేక ఎం. ఎస్. సీ, డిగ్రీ (కనీసం రెండవ క్లాసు 50 శాతం మార్కులతో) కలిగి యుండవలెను. మెథడాలజీ లెక్చరర్లు బి.ఇడి స్థాయిలో అయినా మెథడ్లలో స్పెషలైజు చేసి యుండవలెను

2. లైబ్రేరియను :— వీడైనా ఎం. వీ. డిగ్రీ; మరియూ లైబ్రరీ సైన్సులో డిప్లమా లేక డిగ్రీ కలిగి యుండవలెను

దరఖాస్తు ఫారీలను ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారు వారికి పంపవలెను.

(సం.) డి. మధుసూధనశాస్త్రి,
సెక్రటరీ అండ్ కరస్పాండెంట్.

శ్రీ దుర్గా మల్లేశ్వర ఎడ్యుకేషన్ సొసైటీ

రి. నెం. 105—69.

పోషకులు : శాతవాహన కళాశాల

రిజిస్టరయిన కార్యాలయం : నెం. 26—22—8, తుమ్మలపాలెం పేట, విజయవాడ—3

నోటీసు

శ్రీ దుర్గా మల్లేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ సర్వ సభ్య సమావేశం ది: 17—6—1984న ఉదయం 11—.15 గంటలకు విజయవాడలో గాంధి పార్కు లోని టాంప్ ఆఫ్ కామర్స్‌భవనంలో పోస్టు ద్వారా సభ్యులకు పంపి బడిన నోటీసు లోని కార్యనిర్వాహణలకు నిర్ణీతమైనట్లు జరుగును

(సం) డి. రామారావు,
అధ్యక్షులు.

(సం) జి. ప్రజాపతిరావు,
కార్యదర్శి.

గమనిక :— సొసైటీకి తెలిసిన అడ్రసులకు కార్యదర్శి సమావేశం నోటీసును సభ్యులకు పంపడమైనది. పోస్టు ద్వారా సమావేశం నోటీసు అందని సభ్యులు దీనినే సమావేశం నోటీసు భావించి సమావేశానికి విచ్చేసి, సమావేశంలో పాల్గొనవలసును.

UPSC

Advt. No. 23

Applications on prescribed form are invited by 9th July, 1984 (23rd July, 1984 for applicants from abroad and for those in the Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North-Eastern region, Ladakh Division of J & K State, Sikkim, Lahaul & Spiti Distts. of Himachal Pradesh). Pay scale and upper age limits immediately follow the name of the post.

AGRICULTURE MINISTRY

1. One Sr Tech Asstts, All India Soil & Land Use Survey. (1 *post resvd for ST failing unresvd*). Rs. 550-900. 30 yrs. EQ: M.Sc. Deg in Soil Sc., Agri Chemistry or Agri with specialisation in Soil Sc or eqv.

DEFENCE MINISTRY

2. Eight Asstt Works Managers/ Metallurgists, Jr Time Scale of Indian Ordnance Factories Service. (2 *posts and 1 post exclusively resvd for SC and ST respectively*). Rs. 700-1300. 30 yrs. EQ: A Deg in Metallurgy or eqv. *OR* Must be an assoc member of appropriate recog Instn.

3. Seven Engrs (Mech/Elect) (Russian Language) in the Jr Time Scale of Indian Ordnance Factories Service. (1 *post each resvd for SC and ST*). Rs. 700-1300. 35 yrs. EQ: (i) Bachelor's Deg in Mech/Elect Engg or its eqv. (ii) Dip eqv to interpretership standard in the Russian Language or eqv. (iii) Exp in translation of tech literature/journal from Russian to English.

4. Ten Sr Tech Asstts, D'te Genl of Inspection, DG, Production & Inspection (Naval). (4 *posts resvd for SC failing for ST*). (3 *posts resvd for ST failing for SC*). Rs. 550-900. 30 yrs. EQ: Deg in Electronics Engg or eqv quals.

HEALTH & F. W. MINISTRY

5. Two Sr Tech Asstts (Mass Education & Media). (1 *post resvd for SC*). Rs. 550-900. 30 yrs. EQ: (i) Deg in Telecommunication/Electronics Engg or M.Sc. in Physics with Wireless or Electronics as a subject or eqv. (ii) Exp in the use of Video & Audio Units & Production of Video/Audio Tape Recordings. *OR* (i) Dip in Telecommunication/Electronics Engg or in Sound Recording or eqv. (ii) 3 yrs exp in the use of Video & Audio Units & Production of Video/Audio Tape Recordings.

IRRIGATION MINISTRY

6. One Librarian, C.W. & P.R.S., Pune, Rs. 650-1200. 30 yrs. EQ: (i) Master's Deg in Sc or eqv. (ii) Deg or eqv dip in Lib Sc. (iii) 3 yrs exp in respons capacity in a Lib of standing.

INDUSTRY MINISTRY

7. One Chief Controller of Explosives. Rs. 2250-2500. 50 yrs. EQ: (i) Master's Deg in Chemistry or eqv. *OR* Deg in Chemical Engg/Technology or eqv. (ii) 15 yrs exp in supervisory capacity in storage/handling and/or manufacture of explosives, refining of petroleum & in compressed gases. (iii) Admin exp.

LABOUR & REHAB MINISTRY

8. Two Dy Dirs of Trg/Vice Principals, C.T.I. for Instructors, DGE & T. (1 *post each resvd for SC and ST*). Rs. 1100-1600. 45 yrs. EQ: (i) A Deg in Mech Engg or eqv. (ii) About 5 yrs exp in a modern tool room after graduation. (iii) Admin exp.

STEEL & MINES MINISTRY

9. Six Stores Offers, G.S.I. (1 *post exclusively resvd for SC*). (1 *post each resvd for SC and ST failing unresvd*). Rs. 650-1200. 30 yrs. EQ: (i) Deg in Mech/Civil/Elect/Mining [illegible] (ii) 3 yrs exp in Govt Deptt/[illegible] Body or a private concern in indenting, purchasing & maintenance of tech stores & in the upkeep of stores accounts. *OR* (i) Deg in Sc or eqv. (ii) 4 yrs exp in Govt Deptt or a Public Body or a Private Concern in indening, purchasing & maintenance of tech stores & in the upkeep of stores accounts.

SHIPPING & TRANSPORT MINISTRY

10. One Asstt Executive Engr (Civil), Deptt of Lighthouses & Lightships. Rs. 700-1300. 30 yrs. EQ: Deg in Civil Engg or eqv.

PLANNING COMMISSION

11. One Sr Res Offer (Social Dev), Programme Evaluation Orgn. (*Resvd for ST*). Rs. 1100-1600. 45 yrs. EQ: (i) Master's Deg in Sociology/Anthropology/ Social Psychology/Social Work or eqv. (ii) 7 yrs exp in res/evaluation/dev/ planning/execution of social dev projects/programmes with ref to rural areas. (iii) Knowledge of latest trends/developments in relation to social dev.

12. One Res Offer (Elect Engg). (*Resvd for SC*). Rs. 700-1300. 35 yrs. EQ: (i) Deg in Elect Engg or eqv. (ii) About 3 yrs exp in handling problems relating to Planning and/or design of power systems, power generation, transmission & distribution.

DELHI ADMN.

13. One Radiologist, Nehru Homeopathic Medical College & Hospital, New Delhi. Rs. 1100-1600 plus NPA. 35 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad Deg/ Dip in the concerned speciality recog by the Medical Council of India or eqv. (iii) 2/4 yrs work in respons position connected with the speciality in the case of post-grad Deg/Dip holders respectively.

14. One Pathologist, Nehru Homeopathic Medical College & Hospital, New Delhi. Rs. 1100-1600 plus NPA. 35 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad Deg/ Dip in the concerned speciality recog by the Medical Council of India or eqv. (iii) 2/4 yrs work in respons position connected with the speciality in the case of post-grad Deg/Dip holders respectively.

15. One Physician, Nehru Homeopathic Medical College & Hospital, New Delhi. Rs. 1100-1600 plus NPA. 35 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad Deg/Dip in the concerned speciality recog by the Medical Council of India or eqv. (iii) 2/4 yrs work in respons position connected with the speciality in the case of post-grad Deg/Dip holders respectively.

16. One Obst & Gyane, Nehru Homeopathic Medical College & Hospital, New Delhi. Rs. 1100-1600 plus NPA. 35 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post-grad Deg/Dip in the concerned speciality recog by the Medical Council of India or eqv. (iii) 2/4 yrs work in respons position connected with the speciality in the case of post-grad Deg/Dip holders respectively.

- For application forms, write to Secretary, UPSC, New Delhi-110011 with unstamped self-addressed envelope (23 x 10 cms) indicating name of posts, Advt. & item No. or obtain it from UPSC counter on working days/University Employment Bureaux/State Public Service Commissions/Union Territories Administration at Port Blair, Aizawl, Pondicherry, Panaji, Itanagar & Asstt Employment Officer, Kavaratti/All India Radio Stations, Simla, Leh, Port Blair, Kohima, Imphal, Agartala, Aizawl, Pasighat, Tezu, Tawang, Silchar, Jeypore, Panaji, Gauhati & Calicut. CANDIDATES FROM ABROAD MAY APPLY ON PLAIN PAPER IF FORMS ARE NOT AVAILABLE WITH THE EMBASSY/MISSION FOR THE POSTS OTHER THAN EXAMINATION.
- Qualifications relaxable at Commission's discretion.
- The prescribed EQs are minimum & the mere possession of the same does not entitle candidates to be called for interview. Where the number of applications received in response to an Advt. is large & it will not be convenient or possible for the Commission to interview all those candidates, the Commission may restrict the number of candidates for interview to a reasonable limit on the basis of qualifications & exp higher than the minimum prescribed in the Advt. or by holding a Screening Test.
- Candidates belonging to SC/ST, Ex-servicemen and Commissioned Officers including ECOs/SSCOs etc. may also ask for proforma of certificate of Caste/ Service rendered in Defence Forces, as the case may be.
- Age limits as on 9.7.1984. Relaxable for displaced persons, SC, ST, Ex-servicemen/Commissioned Officers including ECOs/SSCOs. For Government servants relaxable upto 5 yrs unless stated otherwise.
- Fee in crossed Indian Postal Orders for Rs. 8 (Rs. 2 for SC & ST) to accompany the application. Candidates abroad should enclose the fee receipt issued by the Indian Embassy/Mission.

For details see Employment News/Rozgar Samachar issue dated 9.6.1984 published by the Publications Division, Ministry of I and B, Government of India, East Block IV, Level 7, RK Puram, New Delhi-110066.

కైరాబాద్ బజార్



Phone : 46225

కాళ్ళ ఓర్పిన్ ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJBHAN & CO.
అమ్మకాలు మరియుకొనుగోలు
బజార్ పోస్టు, హైదరాబాద్. ఫోన్:42714
యజమాని GANESH & CO.
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్.
ఫోన్: 32861
సుల్తాన్ బజార్
ఫోన్: 41587

ప్రతి బుధవారం మరియు శనివారం వెలువడే 'హైద్రాబాద్ బజారు'లో మీ ప్రకటనలు ఇవ్వండి. రేటు తక్కువ - పరిచయం ఎక్కువ.



ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938 – 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్షి నామ సం. జ్యేష్ఠ శు. ఏకాదశి : శనివారం

1984వ సం. జూన్ 9: శనివారము, శు. ఏకాదశి : రా. 2.18, చిత్ర : రా. 12.49, వర్జ్యం : ప. 9.44 మొదలు 11.14 వరకు

1984వ సం. జూన్ 10: ఆదివారం, శు. ద్వాదశి: రా. 12.19, స్వాతి: రా. 11.37, వర్జ్యం: ఉ. 6.08 మొదలు 7.39 వరకు. తె. 4.59 మొదలు.

ఒప్పలేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.

[మహాభారతము]

శ్రీ రక్తాక్షినామ సం. జ్యేష్ఠ శు: ఏకాదశి, శనివారం

ఒక దశ ముగిసింది

పంజాబులోకి సేనలు ప్రవేశించిన అనతి కాలంలోనే దౌర్జన్యకారులు లొంగిపోయారు. సైనికులు అమృత్‌సర్ బంగారుగుడి ఆవరణలోకి వెళ్లగలగటమే ఒక పెద్ద విశేషం గుడిని ఒక దుర్గంగా మార్చేశారనీ, సైన్యాలు లోపలికి వదితే భయంకరమయిన పరిణామాలు వస్తాయనీ హెచ్చరించినవారు ఎందరో ఉన్నారు. పంజాబులో కొంతకాలంగా దారుణమయిన హత్యలు జరుగుతూనే ఉన్నాయి. ఇవి భయంకరమయినట్టే స్వర్ణాలయంలోకి సేనల ప్రవేశం సందర్భంలో సంభవించిన మరణాలు కూడా భయంకరమయినవే. తీవ్రవాదులకి వెరచే అయి ఉండవచ్చు. సంత్ హర్చందిసింగి లోంగోవాల్, శ్రీ బి ఎస్ తొహరాలు తాము కూడా తీవ్రమయిన ప్రకటనలు చేస్తూ వచ్చారు కాని తేలికగానే అధికారులకి లొంగిపోయారు. ఇది తెరిపి కలిగించే పరిణామమేకాని సంత్ జర్నయిల్ సింగ్ భింద్రన్‌వాలే మరణం విషాదకరంగా ఉంది. ఈయన దారి తప్పిన సిక్కు మతాభిమాని అనక తప్పదు. కాంగ్రెసు (ఇందిర) వారి సహాయంతోనే అకాలీ రాజకీయాలలోకి [illegible] వారు, కాని, సంత్ జర్నయిల్‌సింగ్ భింద్రన్‌వాలే వారి [illegible] పోయారు. ఆయన సందేహంలేకుండా [illegible] లు కలపాయి. ఆ గుణాలు నద్విని [illegible] గురువులు చరిత్రలో ప్రసిద్ధిపొందిన మహావీరులు, మహానుభావులు. వారు తమకి పవిత్రమని తోచిన వాటికి ప్రాణాలని అర్పించటానికి కూడా సందేహించలేదు. ఇటీవల కాలంలో సంత్ జర్నయిల్ సింగ్ వంటివారు హిందువులు, సిక్కుల మధ్య ద్వేషాలని పెంచుతూ వచ్చారు కాని సిక్కు గురువులు "హైందవమత" సంస్కర్తలుగానే చెలామణి అయ్యారు. అమృతసర్ బంగారుగుడి అసలుపేరు "హరిమందిర్". కాశీలో సిక్కులకి ఒక మఠం ఉంటే అది వైష్ణవ మఠంగానే చెలామణి అవుతున్నట్లు చెప్పబడుతూ ఉంటుంది. రంజిత్ సింగ్ మహారాజు గోహత్య కన్నా పెద్ద నేరం లేదని దానికి మాత్రమే మరణశిక్ష విధించారుట. హరిమందిర్‌లో 1905 దాకా "హైందవుల" దేవుళ్లి చిత్రాలు ఉండేవనీ, బిటిమ వారి విధానాల ఫలితంగా అవి తొలగించబడినాయనీ చరిత్ర చెబుతుంది ఐర్‌లాండ్‌లో క్రయిస్తవ కాథలిక్కులూ, ప్రొటెస్టెంటులూ ఒకరినొకరు చంపుకుంటున్నారు. మహమ్మదీయులలో షియా, సున్నీ విభేదాలు కూడా తక్కువవి ఏమీ కావు. భారతదేశంలో ఎన్నో రకాల మతాలూ, భాషలూ, కులాలూ ఉన్నాయి వీటికి చెందిన వారి మధ్య యుద్ధాలు చెలరేగటమూ ఉంది. సుమారు పంతొమ్మిది సంవత్సరాల కింద మదరాసులో హిందీ భాష వ్యతిరేకంగా పెద్ద ఉద్యమం జరిగినప్పుడు ప్రాణనష్టం కూడా జరిగింది. వారు ఇప్పుడు ఏమంటున్నప్పటికీ ద్రావిడ సిద్ధాంతాలని ప్రచారంచేసే రాజకీయవాదులు భారతదేశం యొక్క దక్షిణప్రాంతం విడిపోవాలనేవార్లు. శ్రీలంకలో తమిళ వాదులు కొందరు ఈ రకం కోరికనే వెల్లడిస్తున్నారు. "పంజాబీ సుబా" ఏర్పాటు అయినప్పుడే సిక్కు వేర్పాటు వాదానికి పునాది వేసినటయింది. పంజాబులో సిక్కు మతానికి చెందినవారు గురుముఖిలిపిలో పంజాబీభాషని చదివి-రాస్తే హైందవమతానికి చెందిన వారు దేవనాగరి లిపిలో హిందీభాషని చదివి-రాస్తున్నారన్న సిద్ధాంతం ఎబ్బెట్టుగా ఉంటుంది కాని పంజాబులో ఈ సిద్ధాంతమే ప్రచారంలో ఉంది భాష, నదీజలాలపంపకం, కొన్ని భూభాగాల విభజన, రేడియో మీద మత ప్రచారం- వీటి విషయమయి అకాలీ తీవ్రవాదులు కొందరు ప్రాణాలు తియ్యటానికి కూడా సందేహించలేదు. ఇది సహించరాని విషయం. ఏ ప్రభుత్వమూ మతం పేర హత్యలు జరుగుతూ ఉంటే నిస్సహాయంగా ఉండిపోలేదు. శ్రీమతి గాంధీ విధానాలలో కొన్ని లోపాలు ఉండి ఉండవచ్చు కాని అంత మాత్రాన సంత్ జర్నయిల్ సింగ్ భింద్రన్‌వాలే వంటివారికి భయపడి పోవటం సరికానేకాదు. ఆయన మరణం తప్పకుండా పెద్ద సంఘటనం కలిగిస్తుంది. ద్వేషాలు మరింత పెరిగిపోకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. భారతదేశంలో అభిప్రాయప్రకటన నిషేధించే పరిస్థితులు ప్రస్తుతం లేవు. అందుచేత వ్యాఖ్యాతలు మరింత సంయమనాన్ని అలవరచుకోవటం ఎంతయినా అవసరం. పంజాబు సంక్షోభంలో ఒక దశ ముగిసింది. అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు అందరూ చెయ్యవలిసిన కృషి చాలా ఉంది.

పరిసరాలు చూసి వర్షగమనం చెప్పవచ్చునా ?

ఆదికవి వాల్మీకి తన రామాయణ సంస్కృతిలో "కాలోవర్షతి వర్జన్యః" అని వక్కాణించాడు. అనగా మేఘాలు సకాలంలో వర్షించుగాక యని యర్థము. సకాల వర్షం మానవుని మనుగడకు అవసరమైన ఆహారాన్ని సంపాదించిపెడ్తే—అకాల వర్షము మానవునికి కీడు కలుగజేస్తుంది.

ప్రకృతి సూత్రాలు దాటలేనివి. వాతావరణము లోని మార్పులనుండి మనిషి తనను, తన ఆస్తులను రక్షించుకొనుటకు, ప్రయత్నము చేయగలదేగాని వాటిని ఆపగలిగిమంచలేడు. ఇటువంటి పరిస్థితులలో మానవుడు వాతావరణములో హఠాత్పరిణామాలను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసికొనుట కొరకుగా అనాదిగా ఎన్నో ప్రయత్నాలు, మరెన్నో పరిశోధనలు జరుపుతూనే యున్నాడు. తద్వారా ఆధునిక కాలంలో మానవుడు వాతావరణ వైపరీత్యాల నుండి ఎప్పుడుకొనుటకు సర్వ విధములా ప్రయత్నించు చున్నాడు. వాతావరణ పరిశోధన కేంద్రములు సేకరించిన సమాచారమును ఆయా ప్రాంతాలకు, రేడియోద్వారా, టెలివిజన్ల ద్వారా ముందుగానే తెలియపరచి, తగు ముందు జాగ్రత్తలు సూచించి, వాటివలన జరుగబోవు కష్టనష్టములను చాలావరకు తగ్గించుకొనుచున్నాడు.

ఆధునిక కాలంలో అభివృద్ధిచెందిన వాతావరణ పరిస్థితులను తెలుసుకొనుటకు నేడు ప్రపంచము మొత్తముమీద 8 వేల వాతావరణ పరిశోధన కేంద్రములు రోజుకు 24 గంటలు పనిచేయుచున్నవి. 150 దేశములలో ఏర్పరిచియున్న ఈ కేంద్రములు, ఉష్ణోగ్రత, వాతావరణ పీడనము, నేల మొదలైన అంశములపై పరూడుగా లక్ష పదేలే కొలతలు తీసికొంటాయి. యివేకాక అనేక దేశములు రోదసీలోకి ప్రయోగించిన రాకెట్లు, — ఉపగ్రహములు, నాలుగు వేల వాణిజ్య నౌకలు, మూడువేల విమానములు వాతావరణాన్ని గురించి సమాచారమును సేకరించి వాతావరణ పరిశోధనా కేంద్రములకు పంపుతూ వుంటాయి.

అలనాడు .... ?

ప్రాచీన కాలమునుండి భారతదేశమునందలి ప్రజల ముఖ్యవృత్తి వ్యవసాయము. నేటికాలంలో వలెకాక, పూర్వకాలంలో వ్యవసాయం పూర్తిగా వర్షాధారం. కాల్కలమేణా వర్షాలు పరిగణింపవని కాంక్షాలవలన, చెఱువులు త్రవ్వి నీరు నిల్వచేసు కోవటం తద్వారా వ్యవసాయానికి నీళ్లు సమకూర్చుకొనడం దూరప్రాంతాలకు కాల్వలద్వారా నీటిని మళ్లించడం మొదలైన మార్పులు జరిగాయి.

ప్రాచీనకాలంలో మన పూర్వులు వాతావరణాన్ని పూర్తిగా శోధించి వర్షాగమనాన్ని తక్కగా ఊహించేవారు. అనాడు అవసరాలద్వష్ట్యా వారు జరిపిన పరిశోధనల ఫలితంగా "వర్షశాస్త్రం" ఉద్భవించింది. "వానరాకడ ప్రాణంపోకడ" అన్న పామెలో "వర్షాగమనం" మహర్షులకు అంతుచిక్కినట్లయింది. వారు ఈ వర్షశాస్త్రాన్ని వ్రాసి ముందుతరాలవారికి, ముఖ్యంగా పామరులకు కూడా అర్థమయ్యేలాగున వివరించి తదుపరులకు అట్టిన అనందాలనేకాక, లభ్యాన్ని కలగజేశారు. సాధారణ మానవులకు అందుబాటులోలేని ఈ శాస్త్ర విషయాలు. వారి నిత్య జీవితంలో అందుబాటులోకి వచ్చినవాడు. వారికి అకాల వర్ష ప్రమాదాన్నుండి రక్షణ కలిగినట్లే.

శ్రీ జీవనాథ దైవజ్ఞ విరచితమైన "వనమాల" (వర్షవజి) ఆధునిక కాలంలో పేర్కొనదగిన వర్షశాస్త్రం. ఆ గ్రంథం వర్షాగమనాన్ని యీ విధంగా వివరిస్తున్నది.

1. దండ్రుడు శనియున్న రాశికి 9 లేక 5 యింట వుండినను, మకరరాశి యందుండినను, క్రొత్తనగు మేఘములు గర్జనతో కూడినవై భూమియందు మదికము విచ్చుచున్నవి .(1 అధ్యాయము-4 శ్లో)
2. వర్షాకాలమందు దండ్రుడు శుక్రుడున్నరాశికి ఎడింట జలరాశి యందుండి, బలవంతుడై గురువుచేత చూడబడెనేని లోకమును జలమయముగా చేయుచున్నాడు. (1 అధ్యా – 5 శ్లో)
3. బుధశుక్రులు సూర్యునిలో చేరక ఒకరాశిలో వుండి వీరిద్దరికి నడుమ కుజుడు లేకుండెనేని, మేఘము భూమి యందంతట అధికముగా జలమును వర్షించును. (1 అధ్యా – 6 శ్లో)
4. సూర్యుడు కుజునికి ముందుగా నడచెనేని భూమి యందంతట జలమును వి స్తరింపజేయును. కుజుడు సూర్యునికి ముందుగా నడిచెనేని ఎట్టి అధిక వర్షమును హరించును. (1 అధ్యా – 7 శ్లో)
5. దండ్రుడు బలవంతుడై జలరాశులో నుండినను, కేంద్రములో నుండినను, తత్కాలమునందు అధికముగా జల పదూహమును సృజించును. (1 అధ్యా – 7 శ్లో)
6. సూర్యుడు సాయంకాలమందు మరియొక రాశిం బోయెనేని మన స్వంతోవదు కొరకు నల్లని మేఘమండలము భూమిలో జలమును వర్షించును. (1 అధ్యా – 9 శ్లో)
7. వర్షాకాలమందు దండ్రుడు చేరవశమున జలరాశిని బొందినను, కుజుడు ఇతర రాశి ప్రవేశమగు చుండగను, మేఘము భూమియందధికముగా జలమును వర్షించును. (1 అధ్యా – 10 శ్లో)
8. గురువును, బుధుడును, చలింపుచుండగను, వదవ యింటనున్న శని యొక్క ఉదయాస్తమయములలోను, ఇంద్రోదయాస్తమయములలోను, మేఘము అధికముగా జలమునంతటను వర్షించును. (1 అధ్యా – 11 శ్లో)

(శ్లోకాలు : వర్షఫజి నుంచి)

(ఇంకావుంది)

— వడ్డి సుదర్శనం

గుంటూరులో ఎగ్జిబిషన్ కోలాహలం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జూన్ 8: శుభసంవత్సరంలో 47 రోజులపాటు మండుటెండలు కాలముతో ఏ. పి. కళాశాల గ్రౌండ్సులో నిర్వహించిన "6వ గ్రేట్ షో— ఎగ్జిబిషన్ 84" లక్షలాదిమంది ప్రజల నాకర్షించింది. దాదాపు 3 లక్షల మందికి పైగా ప్రజలు ఈ ప్రదర్శనను తిలకించినట్లు నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

ఏప్రిల్ 18వ గుంటూరు రేంజి పోలీసు డి. ఐ. జి. శ్రీ వి. పి. బి. నాయర్‌చే ప్రారంభింపబడిన ప్రదర్శన మే 3వ తేదీ వరకు జరిగింది. ముగింపు ఉత్సవానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఎ. చెంగప్ప అధ్యక్షత వహించగా నాగార్జున విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా కె. రాజారాంమోహనరావు ముఖ్య అతిథులు తెలిపారు. ఎగ్జిబిషన్ల ద్వారా లభించిన ఆదాయంతో తెనాలిపట్ట నందివెలుగు గ్రామాన్ని దత్తత చేసుకున్నట్లు, యువతరానికి వివిధ వృత్తులలో శిక్షణ ఇచ్చే వృత్తి శిక్షణ పాఠశాలను ప్రారంభించినట్లు ఎగ్జిబిషన్ సొసయిటీ కార్యదర్శి శ్రీ వి. ఎస్. పాత్రి తెలిపారు.

కుక్కల ప్రదర్శన

ఈ సంవత్సరం ప్రత్యేక ఆకర్షణ జూన్ రెండవ తేదీన నిర్వహించిన పెంపుడు కుక్కల ప్రదర్శన. వశుసంవర్ధక శాఖ నిర్వహించిన ఈ ప్రదర్శన గుంటూరు చరిత్రలోనే మొదటిసారిగా జరిగింది. పట్టణంలోని 100 మేలురకపు జాతులకు చెందిన 3 కుక్కలు పాల్గొన్నవి. డి.వి.జి. సతీమణి శ్రీమతి రెమానాయర్ విజేతలకు బహుమతులను అందజేశారు.

శ్రీ రీలాధిరన్‌లా (డచ్‌జాతి), శ్రీ జి.వి. రమణయ్య (ఆల్సేషన్), శ్రీ కె.బి. పొదరి (డాబర్‌మన్), శ్రీ కె.ఎస్.ఆర్. మూర్తి (సామోనియన్), శ్రీ ఎం. వి. ఆర్. కె. ముత్యాలు (దర్శేషన్) శ్రీమతి ఎం. రత్న (జర్మన్ షెపర్డ్) శ్రీ వి.రామారావు (దంచి) శ్రీమతి ఎం.అనసూయ(క్రిమినిటెడ్), శ్రీ వి. నాగేశ్వరరావు (బాక్సర్), శ్రీ కె. చిమ్మిపర్వన రాజా (డాబర్ ఛ్లలు), శ్రీ పి. శ్రీనివాసరావు (లేబ్రడర్), శ్రీమతి ఎం. రత్న (రాంపూర్‌హౌండ్), శ్రీమతి వై. పద్మావతి (ఎస్.డి.) శ్రీ యు. రంగారావు (జెనిస్రు) ప్రభృతులు వివిధ జాతులలో ప్రథమ బహుమతులు పొందారు.

తేఖయ

స్పీడు బ్రేకర్లు ఉండాలి

ఆర్యా, నాదూరు సెంటరులో అసలే రోడు వెడల్పు తక్కువ. అందునా యిరువైపుల పొపులు వెలసియున్న కారణమున వాహనాలు ఆగుటకు సాగుటకు అంతరాయ మగుచున్నది. ఇది లారీలకు రూట్ కాదు. అయినా యదేచ్ఛగా లారీలు తిరుగుతుంటాయి. క్రాస్ రోడ్డు ఒకటి ఉన్నందున అది దాటునప్పుడు ప్రమాదములు ఇరుగుచున్నవి. వాహనముల వేగం అదుపులో ఉంచేందుకు ఇక్కడ స్పీడుబ్రేకర్లు అవసరం.

—యస్ జే. పేదిది చెన్నాడిచెరువు 534240.

విజయవాడ—విద్య

ఆర్యా, ఆంధ్రప్రదేశ్‌లోని అతి పెద్దనగరాలలో విజయవాడ ఒకటి. "వ్యాపారకేంద్రం"గా దీనికి ఎంతో ప్రాముఖ్యతవుంది. అనేక రైళ్ళు బస్సులకు యిది కూడలి కేంద్రం. వ్యాపారరీత్యా నిత్యం ఎన్నోవేల మంది జనం ఎరిసర గ్రామాలనుంచి విజయవాడ వస్తుంటారు.

అన్నిరంగాలలో శీఘ్రగతిని పురోగమిస్తున్నప్పటికీ ఈ నగరం విద్యారంగంలో తగినంత ప్రగతిని సాధించుకోలేకపోయింది. ఈ నగర జనాభా సుమారు 4 60,598 మంది. నగరంలోవున్న అన్ని కళాశాలలలో డిగ్రీస్థాయి వరకే విద్యాబోధన జరుగుతోంది. ఇక్కడ పిజి కళాశాలలు లేకపోవడం వలన డిగ్రీ అనంతరం చదువులు కొనసాగించడానికి అవకాశంలేదు.

డిగ్రీలు పూర్తిచేసిన విద్యార్థులకు హైచదువులు ఒక పెద్ద సమస్య. ఇక్కడివారు చదువులకోసం గుంటూరు వెళ్ళవలసిందే. గుంటూరులో పిజి కోర్సులు బోధించే కళాశాలలు వున్నాయి. విద్యా రంగంలో విజయవాడని గుంటూరుతో పోల్చిచూస్తే విజయవాడ వెనుకబడివుంది. పిజి కళాశాలలకు ఎంతో గిరాకీ ఉన్నప్పటికీ రూడ విజయవాడలో ఇంతవరకు ఒక పిజి కళాశాల కూడా నెలకొల్పబడలేదు.

తగినంతఆర్థికఅవకాశాలు లేనందున ఇక్కడనుంచి బయటిపూళ్ళకు వెళ్ళి చదువులు కొనసాగించడం మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు అసాధ్యమవుతుంది.

విజయవాడలో పిజి. కోర్సులు బోధించే ఒక పగటి కళాశాలను కాని, సాయంత్రం కళాశాలను కాని స్థాపించుటకు వెంటనే ఏర్పాటు చేయవలసిందని రాష్ట్రప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. ఉజ్వల భవిష్యత్తుకోసం మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులే గాక అందరూ తమపై చదువులు కొనసాగించుకోవడానికి యిది దోహదం చేస్తుంది. ఇక్కడ ఒక పిజి, కేంద్రాన్ని ఏర్పాటు చేసిననాడు విద్యారంగంలో కూడా విజయవాడ, తన ప్రత్యేకతనునుపార్థించు కొంటుంది. హర్షణీయమైన ఈ చర్యను తీసుకునే ప్రభుత్వానికి ఈ తరమేగాక రానున్న తరాలవారు కూడా కృతజ్ఞులై వుంటారనడంలో సందేహంలేదు.

ఎస్. యేలుమలై 26.13.47, సన్యాసిరాజు వీధి, గాంధీనగర్, విజయవాడ-520003.

మనవి

ఆర్యా, మా ఊరికి తగు తపాల సౌకర్యం లేదు. కొత్తగూడెం నుండి 10.5.84నఇచ్చినటెలిగ్రామ్ 280కిలో మీటర్ల దూరంలో యున్న మా ఊరికి 20.5.84 వరకుకూడ చేరుకోలేదంటే మాఊరికి గం తపాల సౌకర్యం ఎలాంటిదో సామాన్యుడికి కూడ అర్థమై పోతుంది అధికారులు మా ఊరికి తగు తపాల సౌకర్యంను కల్పించి వెంటనే ఉత్తరములు మా ఊరి బోస్టు ఆఫీసుకు వచ్చేలా చూడగలరని మనవి.

—ఎం. డి. షఫియుద్దీన్ ఇ. నెం. సి. 85, మాదారం, (అదిలాబాదు) 504220.

మట్టెలు శాస్త్రమా, ఆచారమా?

ఆర్యా వివాహములు ప్రపంచమంతటా జరుపబడుచున్నవి కాని సర్వదేశములకన్న భారతీయ శాస్త్రోక్త వివాహము అతి విశిష్టమని ఎల్లరిచే భావింపబడు చుండుట సర్వజన సమ్మతము. భారతీయ వివాహ పద్ధతులు, వారి ఆచరణ దంపతులను శాశ్వతముగ బంధించి ఉంచుతున్నవి మన వివాహములలోను ఏదోరీతిగ కొన్ని క్రమములలో కనుపించనివిగ ఆచారములు చోటుచేసుకొన్నవి. అట్టి వాటిలో ఏ మంత్ర తంత్రములు లేక వధువుకు కాలిప్రేళ్ళకు ధరింపజేసేది మట్టెలు లేక మెట్టెలు. అవి జారిపోకుండ వుండుటకే వాటి తర్వాత ధరించెది "పిల్లెట్లు" అనబడేది చిన్న చిన్న చుట్టలు "వివాహవ్యవస్థ" అను గ్రంథమును వ్రాయు చూ వీటి విషయము కొరకు వెదుకగా ఏ గ్రంథములోను కానరాదు.

విజ్ఞులు ఈ విషయము ఎచటనైననూ, ఏ గ్రంథములోనైననూ చూచియుండిన, పత్రికా ముఖమునగాని లేక నేరుగా నాకు కాని తెలియజేయ ప్రార్థితులను

వ్రాసినందుకు వారిపేరు చిరునామా నా గ్రంథములో తప్పక ముద్రించగలను.

డా॥ టి ఆర్. కృష్ణన్ వైశ్య వివాహ సహాయసమితి పాతనహాకార బ్యాంకుభవనం చీరాల.

జీతాలు

ఆర్యా, ఇటీవల ఉద్యోగాలు కోల్పోయిన మాజీగ్రామాధికారులకు 3 నెలల జీతము ఇమ్మని "సుప్రీమ్ కోర్టు" ఆర్డర్ పంపినా ఇంతవరకు జీతాలు ఇవ్వలేదు. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వానికి చీము కుట్టినట్లయినా లేదు. రాష్ట్రప్రభుత్వము మానవతా దృక్పథముతో 3 నెలలజీతము తొందరగా చెల్లించ వలసినదిగా కోరుచున్నాను.

వి. శ్రీరామమూర్తి, శాళ్లపాలెం, (విశాఖ)

నెట్టి రోడ్లు

ఆర్యా పాలకొల్లు పట్టణం నుంచి యలమంచిలి గ్రామం వరకూ రోడ్లు గోతులుగాను, యలమంచిలి నుంచి చించినాడ గ్రామంవరకు ఆర్.టి.సి. బస్, గుర్రపుబండ్లు ఓనీ టికి గవర్నమెంటు రోడ్లు పనికి గ్రావెల్, మెటల్ చేరవేసే లారీలు ఇలా హెచ్చు వాహనములు నడిచే రోడ్ మాత్రం ఉంది. అరోడ్ మీద వాహనములకు ఆటంకముగా వరిపప్పులు నూర్చుచున్నారు ట్రాక్టర్‌లసహాయంతో కనీసం సైకిలు వెళ్ళడానికి కూడా కుదరటం లేదు. ఇది పాలకొల్లు పోలీస్‌స్టేషన్ వారు పట్టించుకొనటలేదు.

పి. జాన్ ప్రసాద్, మేడపాడు వయా పాలకొల్లు (వ. గో.)

అడపడుచుల ఆవేదన

ఆర్యా మాగ్రామము తొలుచూరు పల్లి. ఈ గ్రామం తాలూకా కేంద్రమైన పెక్కలికి 15కిమీటరు దూరంలో యున్నది. మా గ్రామంలో సుమారు 500, ఇళ్ళు 1200 జనాభాగల గ్రామము ఇంతగ్రామ మయినప్పటికి మంచినీటి పథకముగాని గ్రామీణగృహ నిర్మాణ పథకముగాని వైద్యసదుపాయము గాని లేక చాలా బాధపడుతూ యున్నారు. గ్రామంలో ఉన్న జనాభా అంతయు బిసి కి చెందినవారే తప్ప ఎస్.సి. చెందినవారు ఒక్కరు లేరు. మంచి నీటికి కరువై మా గ్రామము ఆడపడచులు 1 కిలోమీటరు దూరంలో వున్న పెక్కలి దగ్గర నూతికి రాత్రి 2 గంటల ప్రాంతంలో వచ్చి నీరు తెస్తూయున్నారు. త్రోవలో ఎలుగుబంట్లు దొంగల భయంవలన ఒక రిద్దరు వెళ్ళటం చాలాకష్టంగా వుంది. ఎలక్షన్ ముందుహామీలు పడేఅవేదన అడపడుచుల మీదనున్న గౌరవంతో వెక్కి వెక్కి ఏడ్చి మా చెల్లెళ్ళకు సరియైన నీటివసతి లేక బాధపడుతూ యున్నారు. అందువలన నేను గద్దె ఎక్కిన మరుక్షణమే గ్రామానికి రెండు మంచినీటి వసతులు కల్పిస్తానని గొంతుకచిట్లిపోయేలాఅరచి మాచేఓట్లు వేయించుకొని గద్దె ఎక్కాక పెట్టవాని చేతిలో రాయివుంటే ఎవరిమీద విసురుతాడో వానికే తెలియదన్నట్లుగా ఎప్పుడు ఎవని చేస్తాడో మాఅన్న గారికే తెలియదు

తిర్లంగి సత్యవతి గూన. కరువమ్మ, తొలుచూరుపల్లి, చెక్కలిపోస్టు (శ్రీకాకుళం)

త్వరలో

డైలీ సీరియల్

సరికొత్త నవల

ప్రారంభం!

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

74వ సర్గ

ఆదిత్యపథ మాక్రమ్య జగామస గతశ్రమః
హనుమాన్ త్వరితోవీరః పితృతుల్య పరాక్రమః 4

ఆవెళ్ళడం సరాసరి సూర్య రథమార్గాననే వెళ్ళాడు. గగనరంగాన వాయువేగముతో వెళుతూన్న సమయములో హనుమంతుడు శ్రమ అంటే ఏమిటో తెలియకుండా వెళ్ళుతున్నాడు.

జవేన మహతాయుక్తో మారుతిర్మారుతో యథా
జగామ హరిశార్దూలో దిశశ్శబ్దేన నాదయన్ 5

స్మరన్ జాంబవతో వాక్యం మారుతిర్వాంతరంహసా
దదర్శ సహసాగత్యా హిమవంతం మహాకపిః 5

ఆవెళ్ళడములో మారుతి చూపుతూన్న వేగం మారుతసామ్యంగా ఉంది. మధ్య మధ్యలో ఏదోధ్వని చేస్తున్నాడు. అధ్వనికి దశదిశలూ మారుమ్రోగుతున్నాయి. అలాగే జాంబవంతుడు చెప్పిన స్మరిస్తూ మారుతి హిమగిరిని చూశాడు.

నానాస్రవణోపేతం బహుకందర నిర్ఝరం
శ్వేతద్రిచయ సంకాశై శృంగైర్భాతి దర్శనైః
శోభితం వివిధైర్వృక్షై ర గమత్సర్వతోత్తమమ్

సువిశాలములైన గుహలతో. గల గలపారే సెలయేళ్ళతో, తెల్ల మబ్బులు రాశిపోసినట్టున్న శిఖరాల అందమైన ఆకృతితో, వివిధ వృక్షాలతో విరాజిల్లుతూన్న గిరిరాజును చూశాడు మారుతి.

పతం నమూసాదం మహాసానేంద్ర
మత్రవ్రద్ధోత్తమ హేమశృంగం
దదర్శ పుణ్యాని మహాశ్రమాణి
సురర్షి సంఘోత్తమ సేవితాని 5

ఎత్తుగా పెరిగిన బంగారు శిఖరాలతో కమలపండువుగా ఉన్న హిమగిరిని సమీపించి దానిపైన కొనివున్న మహర్షుల ఆశ్రమాలను దర్శన మాత్రాన పవిత్రంచేసే పుణ్యధామములను చూశాడు మారుతి

[సశేషం



దినఫలం

9-6-1984 శనివారం శక. సం. 1906_జ్యేష్ఠం_19

* మేషం : స్థిరాస్తి పెంపొందించే మార్గాలున్నాయి. గమనించి మెలగండి. నూతన ప్రయోగాలకు యిది సమయం గాదు.
* వృషభం : కోరి బందువిరోధం తెచ్చికోకండి. ఎవరిలోఘర్షణ పడటం ఎమంత మంచిదిగాదు. ఇబ్బంది కలిగించే గ్రహస్థితి గలదని హెచ్చరిక.
* మిథునం : మీ ఆయిపోజిషనందు కించిత్తు వృద్ధిగలదు. శత్రువర్గం మరీ పెచ్చు పెరిగిపోకుండా చూడవలసిన అగత్యమున్నది. వ్యవహారరీత్యా మేలైనదినం.
* కర్కాటకం : ప్రయోగంలో. గ్రహాల్లో పెరుగుదల వివిధ విధాలుగా అనుకూలత గల దినం.
* సింహం : సరిసమానస్థులతో ఘర్షణ [illegible] అధికం కావచ్చు. ప్రయత్నిస్తే మీకుంటవలసిన [illegible] గ్రహించండి.
* కన్య : వ్యాపారరీత్యా మేలైనదినం. పాటిభారిలో పేరు ప్రతిష్ఠలు ఎర్పడగల అవకాశాలుంటాయి. గృహ సంబంధాభివృద్ధికరమైన దినం
* తుల : అలోచనలు ఫలిస్తాయి. మంచి ఆదాయం చేతికి అందనున్నది. రాజకీయంగా మేలు అందుకోనున్నారు. దాలాకాలంగా ఎదురుచూచే వాహనం అందుకోగలరు
* వృశ్చికం : అనవసర ప్రయాణాలు చేయనున్నారు. గ్రహించి మరీ మెలగండి. స్థిరాస్తితో పేచీలు తలఎత్తగలవు. గ్రంథప్రకటన కర్తలకు అనుకూల దినం.
* ధనుస్సు : వ్యాపారరీత్యా మేలైనదినం. ఒడిదుడుకులేర్పడకుండా ఒకానొక వ్యాపారాన్ని చూచుకోవాలి. కాని వారి సమూహాన్ని జాగ్రత్తగా గమనించాలి.
* మకరం : వృత్తియందు పెంపువినిపిస్తుంది. ఆశించిన ఆదాయం అప్రయత్నంగా లభిస్తుంది. నూతనాంశాలు గ్రహిస్తారు. వైజ్ఞానికంగా ఉత్తమ ఫలదాయక దినం.
* కుంభం : సాంఘికంగా మీకు మేలు జరగనున్నది. సాహిత్యరంగం నందవకాశాలు లభ్యంకాగలవు. వృత్తియందు పెంపు లభింపనున్నది.
* మీనం : మీకృషి నాలుగురంగాలలో రాణింపునకు రాగలదు "కృషితో నాస్తిదుర్భిక్షమ్" గదా! అప్రయత్న ధనాదాయం కూడ చేకూరగల దినం, గమనించండి.

—విద్వాన్ కోటు సత్యరింగయ్యశాస్త్రి

తెలుగుదేశం తప్పుడు విధానాలు: శ్రీ ద్రోణంరాజు విమర్శ

అవనిపర్లి, జూన్ 8 : ఇందిరాకాంగ్రెసు పాలనలోవున్న జిల్లాపరిషత్‌లను కైవసం చేసుకోవటానికి ప్రయత్నించటంలో తప్పులేదని, వాటిని కైవసం చేసుకోవటానికి తప్పుడువిధానాలకు పాల్పడమని తెలుగుదేశం ప్రధానకార్యదర్శి శ్రీ ఉపేంద్ర చెప్పటం దెయ్యాలువేదాలు వల్లించినట్లుగా వుందని విశాఖ జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ వ్యాఖ్యానించారు.

అనేకజిల్లా పరిషత్తులను కైవసం చేసుకునేందుకు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించటంలో తెలుగుదేశంపార్టీ ప్రయత్నించుకోవటం ఎట్లా సరియనదని ఆయన ప్రశ్నించారు. కాస్త జిల్లాపరిషత్తును నిలబెట్టుకోవటానికి అధ్యాన నిర్మాణం ప్రవేశపెట్టిన తరువాత రాజ్యసభ, శాసనమండలికి చెందిన 8 మంది సభ్యులను జిల్లాపరిషత్‌లో సభ్యులుగా చేర్చుకోవటం తప్పుడువిధానం కాదా అని శ్రీ ద్రోణంరాజు ప్రశ్నించారు.

కాంగ్రెస్‌లోని అన్నివ్యాధులు మాత్రమే రాష్ట్రంలో అనేక జిల్లాపరిషత్‌లను తెలుగుదేశంపార్టీ కైవసం చేసుకోగలిగిందని, ఇప్పటికి కొన్ని జిల్లాలో కాంగ్రెసుపార్టీ పనైక్యంగా వ్యవహరిస్తే తెలుగుదేశం కైవసం చేసుకున్న జిల్లాపరిషత్‌లను తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం వుందని శ్రీ ద్రోణంరాజు అన్నారు.

ఆదివారం నాల్గవ వారంలోగాని, లేక వచ్చేనెల మొదటివారంలోగానిరాష్ట్రంలో జిల్లాపరిషత్ అధ్యక్షులు, పంచాయితీసమితి అధ్యక్షులు సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ ద్రోణంరాజు అన్నారు.

వినుకొండ బస్ డిపో దీన గాథ



వినుకొండ ఆర్.టి.సి. డిపోలో ప్రయాణీకుల రద్దీని పై చిత్రంలో చూడవచ్చు

వినుకొండ తాలూకా గుంటూరు జిల్లాకు సరిహద్దుగా రాయలసీమ ప్రవేశానికి ముఖ్య ద్వారంగా ఉంది. నాగార్జునసాగర్ జలాలు ఈ తాలూకాలోను పరిసర తాలూకాలలోను ప్రవేశించడంతో ఎందుకూ పనికిరాని పూసర క్షేత్రాలుగా ఉండే భూములన్నీ సస్యాన్నలంగా మారి బంగారు పంటలు పండుతున్నాయి. ఈ మార్పు ఆధారంగానే జన సాంద్రత విపరీతంగా పెరిగింది. వ్యవసాయం పెరిగింది. వ్యాపారం పెరిగింది. కాని వాటికి అనుగుణంగా రవాణా సౌకర్యం పెరగలేదు. కారణం ఏమిటి ?

వినుకొండ ఆర్.టి.సి. డిపోను 1962లో 9 బస్సులతో ప్రారంభించారు. రాయలసీమ వైపు నుండి నల్గొండ జిల్లాకు వెళ్లు బస్సులన్నీ ఈ డిపో మీదుగా వెళ్లవలసి ఉన్నది. భవిష్యత్తులో ఈ డిపో బాగా అభివృద్ధి చెందవలసి ఉంటుందని అన్ని వర్గాలకు వీలు కలుగునట్లు పాలుగు ఎకరములు స్థలం సేకరించారు. కాని వారు ఆశించిన మేరకు ఈ డిపో అభివృద్ధి చెంద లేదనుట నూటికి నూరు పాళ్లు యదార్థమే.

ప్రస్తుత పోర్కోన్న పరిస్థితుల ప్రభావంతో ప్రయాణికుల సంఖ్య సంవత్సరం విపరీతంగా పెరుగుతూ వచ్చింది. కాని ఆ సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యగాని పాలిస్తున్న కొత్త సర్వీసులు గాని పెరుగలేదు. ప్రస్తుతం ఈ డిపోలో 43బస్సులుండగా ఉన్నవి. వీటిలో కుంటివి, గుడ్డివి, కుమ్మరి గాక పూర్తిగా సర్వీసులకు ఉపయోగిస్తున్నవి 7 బస్సులు ఉన్నవి. ఈ బస్సులన్నీ సుమారు 7 నుండి 9 లక్షల కిలో మీటర్లు నడిచే అయినప్పటికీ ఇంకా వాటిని ఉపయోగిస్తున్నారు. పాడం వాటికి వారు, వాయలేదు గాని ఉంటే ఎప్పుడో అవి ఎదురు తిరిగి ఇక మేము తిరగలేమని చెప్పి ఉండవి. [illegible] బాధను చూసేవారు లేరంటన నిర్జీవ ప్రాణులుగా అని కనిపిస్తుంటాయి. పాత బస్సుల స్థానే కొత్త బస్సులు అన్ని డిపోలో కనిపిస్తుంటాయి గాని, ఈ డిపో ఏం పాపం చేసుకుందో గాని గడిచిన మూడు సంవత్సరాలకాలం నాలుగు బస్సులు వచ్చాయట. ఇది వినడానికి కూడా వింతగా ఉన్నది.

ప్రతి నిత్యం ఈ డిపో బస్సులు కాక రాయలసీమ నుండి విజయవాడ వైపు వెళ్లునని, విజయవాడ నుండి రాయలసీమ వెళ్లు సుమారు 25 బస్సులు ఈ డిపోకు వచ్చి వెళ్లవలసింది. ఈ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు మంచి అనువైన మరుగు సౌకర్యం లేదు. దూరపు ప్రయాణములు ఎంత సేపని బిగబట్టుక కూర్చోగలరు. అందుకే తప్పని పరిస్థితి ఏర్పడి నాగరికులు గాని అనాగరికులు గాని స్త్రీలు పైతం సిగ్గు, బిడియం విడిచి వారి పని పూర్తి చేసుకుంటారు. ఇది నిత్యమూ జరిగే ఒక ప్రక్రియ. కర్నూలు జిల్లా, నంద్యాల, ఆత్మకూరు డిపోల నుండి, కడప జిల్లా ప్రొద్దుటూరు డిపోనుండి విజయవాడకు బయలుదేరితే వినుకొండ వచ్చేవరకు (సుమారు 150 కిలోమీటర్లు) మధ్యలో ఆర్.టి.సి. వారి డిపో లేదు. రాయలసీమకు వెళ్లునపుడు కూడా యిదే పరిస్థితి గలదు. ఇక్కడి ప్రయాణికుల సౌకర్యం, అలాగే ఇతర డిపోల నుండి వచ్చు సూపర్ ఎక్స్ ప్రెస్ పాసింజర్ బస్సులలో ప్రయాణించే దూర ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని ఇక్కడ మంచి అధునాతనమయిన బస్సుస్టేషను నిర్మించక తప్పదు. ఈ బస్ స్టేషన్ నిర్మాణానికి అవ్ డిపోకు అనుకుని నిరుపయోగంగా ఉన్న పంచాయితీ స్థలమును సేకరించవచ్చు.

ఇక ఈ డిపోలో 30 సర్వీసులు దాకా నడుస్తున్నాయి. వీటిలో పల్లె ప్రాంత సర్వీసులు బహు తక్కువ. ఉన్నవాటిలో కూడా చాలినన్ని ట్రిప్పులు వేయకపోవడంతో వారు వినుకొండ చేరడానికి అన్య మార్గాలు చూసుకుంటుంటారు. ముఖ్యంగా మతుకుమల్లి, పిట్టంబండ, పెల్లటూరు, కురిచెడురూట్లలో విపరీతమయిన ప్రయాణికుల రద్దీ కనిపిస్తుంటుంది.

ఈ డిపోకు సీజనులో ప్రతి నిత్యం 53 వేలు, ఆఫ్ సీజనులో 48 వేలు దాకా కలెక్షనులు వస్తున్నాయి. వీటిని ఆఫ్ సీజనులో కూడా 60 వేలుకు తగ్గకుండా కలెక్షనులు రావడానికి అనేక అవకాశాలు కలవు. పల్లె ప్రాంతాలకు నూతన సర్వీసులు, ఉన్న సర్వీసులలో ట్రిప్పుల సంఖ్య పెంచడం చాలా ముఖ్యం.

వినుకొండ నుండి భద్రాచలంకు నాగార్జునసాగర్ ఖమ్మం మీదుగా నూతన సర్వీసులు ప్రవేశపెట్టడం వలన నాగార్జునసాగర్ కుడి, ఎడమకాలువ ప్రాంతాలను కలుపడం జరుగుతుంది.

వినుకొండ పట్టణం గుంటూరుజిల్లాలో ఉన్నప్పటికీ ఆర్.టి.సి. డిపో ఒంగోలు డివిజనులో ఉన్నది. ఇది అటు ప్రయాణీకులకుగాని, అటు సంస్థలో పనిచేయు ఉద్యోగులకుకూడా చాలా బాధాకరంగా ఉంది. త్వరలో నూతనంగా ఈ జిల్లాలోని కొన్ని డిపోలను కలిపి ఒక డివిజను ప్రారంభించనున్నట్లుగా రూఢిగా తెలుస్తున్నది. దీనికి వినుకొండ డివిజను అని పేరుపెట్టి ఈ డివిజను క్రింద నరసరావుపేట, చీరాలలాంటి పేట, మార్కాపుర్, సత్తెనపల్లి డిపోలు చేర్పడం మంచిది.

—వి. హనుమయ్య

చిత్ర సమీక్ష

కాయ్ రాజా కాయ్

"గడ్డి తిని పశువులు పాలిస్తాయి. నాకా గడ్డి తిని పాలకులు పరిపాలిస్తారు" ఈ సూత్రం వల్లించిన ప్రెసిడెంట్ రాజారావు (రావుగోపాలరావు), ల్యాండ్ సీలింగ్‌లో అప్పి పోకుండా భార్యకి విడాకులు ఇచ్చిన మునసబు (నూతన్ ప్రసాద్) లు లోపల్లికి పాలకులు. మేక భాషల్లో గ్రామీణులని మోసపుచ్చే వీరికి ధన దాహం, పదవి దాహం ఎక్కువ.

రాజారావు తన ఆవిటి కూతురు (అరుణ)కి ఇల్లరికపుటల్లుడుగా పడి ఉంటాడనే భావంతో నిరుపేద నిరుద్యోగి హరిబాబు (శివకృష్ణ)కి యిచ్చి వివాహం చేస్తాడు. విద్యావ భావాలు గల అల్లుడు దళిత గ్రామం అని తరువాత గ్రహిస్తాడు. తుండ్రుమూలంగా జెయిలుకి వెళ్లివచ్చిన ప్రెసిడెంట్ చిన్నారి కొడుకు "పురాణాలు పితపలయినా కొత్త కథలే చెబుతాయనే" మాటకి ఉపదేశంవల్ల మళ్లీదళితావాసం దాలుస్తాడు. రామయ్య (పి. ఎల్. నారాయణ) పాలిటి కాజేసి అతని కొడుకు చంద్రయ్య (మురళీమోహన్)ని పాలేరుగా పెట్టుకుంటాడు ప్రెసిడెంటు. పికకల డబ్బుతో వడ్డి వ్యాపారం చేసే తిరువతమ్మ (నిర్మల) కూతురు సావిత్రి (సుమలత) చంద్రయ్య ప్రేమిస్తాడు.

సంబంధం కలుపుకొనే విషయంలో తగాదాడి మునసబు, చంద్రయ్యని ప్రెసిడెంట్‌పైకి ఉసిగొల్పుతాడు. చంద్రయ్యకి హరిబాబు సహకరిస్తాడు. కష్టాలని దిగమింగుకుని వస్తుతూ బతికే బ్రతవయ్య (చంద్రమోహన్) వారిద్దరికీ తోడ్పడతాడు.

తిరిగి ఎన్నికలని మంచి చేసుకుని చంద్రయ్య వివాహ సమయంలో అతనిపై హత్యా నేరం మోపి ఉరి శిక్ష వేయిస్తాడు ప్రెసిడెంటు. కేసు నడుస్తుందగానే సావిత్రి జైలులో ఉన్న చంద్రయ్య చేతి తాళి కట్టించుకొని రాజారావు దగ్గర ప్రతిజ్ఞ చేస్తుంది.

పాపం పండేదాకా పాలకుల ఆటలు బాగానే సాగుతాయి. చివరికి కొడుకు, అల్లుడితో పాటు భార్య, కూతురు కూడా అసహ్యాలు కొంటారు. జరిగిన మోసాన్ని గ్రామీణులు గ్రహిస్తారు. ప్రాణప్రదమయిన భార్య (తులసి) దూరం కావడానికి ప్రెసిడెంట్ కారకుడని బసవయ్య తెలుసుకుని నరసింహావతారం ఎత్తుతాడు.

సావిత్రి ప్రతిజ్ఞ నెరవేరుతుందా ? బసవయ్యకి జరిగిన మోసం ఏమిటి ? ప్రెసిడెంట్ మునసబుల అంతిమ ఘడియలు ఎలా ముగుస్తాయి?

చంద్రమోహన్, మురళీమోహన్, శివకృష్ణలపై నటన, రావుగోపాలరావు మాటలు, నటనావాతావరణం, నూతన్‌ప్రసాద్, నిర్మల, పి. ఎల్. నారాయణల పోషణ దొరణి, సుమలత, తులసి హావభావాలు ప్రేక్షకులను ఆకట్టుకొంటాయి. ప్రెసిడెంట్ భార్యగా శుభ, మునసబు భార్యగా కృష్ణవేణి, సుత్తివేలు, గోకిన రామారావు నటించారు.

చక్కని ప్రకృతి సౌందర్యంతో నడిచిన లక్ష్మణగారే కెమేరా, అనూరాధ 'కాయ్ రాజా కాయ్' అంటూ చేసిన 'సిల్క్ స్మార్క్' నాట్యంతో కొద్దిసేపు తెర జిగేలుమనిపించింది.

ఈ 'కాయ్ రాజా కాయ్' చిత్రానికి కథ, మాటలు, పాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు పట్టిన్నగా నిర్వహించిన పరచూరి బ్రదర్స్ అభినందనీయులు. నిర్మాత ఆలపాటి రిరగారావు, సంగీతంలక్ష్మీ, వంశీకృష్ణ విడుదల.

— కె. రంగారావ్

కృష్ణాజిల్లాలో పెరుగుతున్న దాన్యం, బియ్యం దరలు

మచిలీపట్నం, జూన్ 8 : గత 10 రోజులుగా యిక్కడ ధాన్యం, బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోతూనాయి. అసలు యింకా పెరిగే అవకాశాలున్నట్లు చెబుతున్నారు.

ప్రభుత్వం ధర క్వింటాలు ధాన్యం ముసారి రకం రు 120లు అయినా, 78 కిలోల ధాన్యం బస్తా రు. 135 నుండి రు. 140లు, 1235 రకం ప్రభుత్వ ధర క్వింటాలు రు 126లున్నా, 78 కిలోల బస్తా రు 115 నుండి రు 120లు, ఐ. ఆర్. 50 రకం కూడా యిదే ధరలకు కొనుగోలు జరుగుతున్నదని, పెరుగుదలకు కారణం, మహారాష్ట్ర గోదాములకు బియ్యం ఎగుమతులకు పర్మిట్లు జారీ కావటమేనని అంటున్నారు.

ప్రభుత్వం మిల్లర్లకు పర్మిట్లకు బదిలీ నిర్బంధంలేని కోటాలు చెల్లింపు పూర్తి గాకపోయినా పర్మిట్లు యిస్తున్నట్లు, దీనిలో స్వల్పకంగా ముసారి బియ్యం రు.320 నుండి రు. 330కు, విజయవాడలో రు 340 నుండి రు 370లు ధర పలుకుతున్నదని చెప్పుకుంటున్నారు.

బందరులో గతవారి టార్గెట్లుకు మించి రోజు సేకరణ జరిగిందని, యిపుడు అప్పటి కంటే మిల్లుల సంఖ్య పెరిగినా మార్కెటులో నాణ్యత పంటు సేకరణ జరగలేదని, టార్గెట్లు చెల్లింపు పూర్తిగానాని లేదా 50 శాతం సేకరణ జరిగినప్పుడే పరాయి రాష్ట్రాలకు ఎగుమతులకు పర్మిట్లు యివ్వాలనే నిబంధన ఆచరణలో పెట్టేవారని, యిప్పుడు ఆ నిబంధనలు అమలులో లేవా ? అన్న అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఉ

—o—

పీరమట్టం సమితిలో మేలిరకం వరి విత్తనాల పంపిణీ

శ్రీకాకుళం, జూన్8: పీరమట్టం సమితిలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 21 టన్నుల అభివృద్ధి చేసిన వరి విత్తనాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు జరిగాయని, పీరమట్టం పంచాయితీ సమితిలో ఇటీవల ఎరువులు, విత్తనాలు మొదలైన వ్యవసాయ ఆవశ్యక పరికరాలకు సంబంధించిన జాతీయ పక్షోత్సవాలకు వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టరు శ్రీ కె. రామారావు తెలియచేశారు.

నస్సు, విస్సకాలు రైతులకు సమితి అధ్యక్షులు శ్రీ దూసి తమ్మయ్య వేరుసెనగ పైరుకు సంబంధించిన 75 మినికిట్స్, కందులకు సంబంధించిన 25 మినికిట్స్‌లనూ పంపిణీ చేశారు.

"కోరమండల్ ఫెర్టిలైజర్స్" మార్కెటింగ్ మేనేజర్ (శ్రీ కె.శ్రీనివాసరావు,(శ్రీ టి. సత్యనారాయణ)

టింగ్‌మేనేజర్ (శ్రీ కె.శ్రీనివాసరావు,(శ్రీ టి. సత్యనారాయణ (కోరమండల్ ఫెర్టిలైజర్స్) (శ్రీ డి. సూర్యనారాయణ బి. డి. ఓ., శ్రీ ఎ. గోవిందరావు వ్యవసాయ మోయ్ డైరెక్టర్, వ్యవసాయశాఖ బారూకోరమండల్ ఎరువుల సంస్థ వంటి సంస్థలు అందజేస్తున్న సహాయం, సేవలను సద్వినియోగం చేసుకోవాలి కృషి చేయమని కృషీవలులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎన్.వి. రాయుడు (వ్యవసాయ అధికారి) వందన సమర్పణ చేశారు. (ii)

రామంజీ పాఠశాలలో వృత్తి విద్యాకోర్సు

మచిలీపట్నం, జూన్ 8 : తరకటూ ఒక చరిత్ర సృష్టించుకుని దేశం మొత్తంలో మహాత్మా గాంధీకంటే ముందే హరిజనోద్ధరణ కీ.శే. రామంజీరావు పంతులు ప్రారంభించి వృత్తి విద్య, మనతో కూడివరామంజీ హైస్కూలులో పుస్తకంపైగా నిలిపి వేసిన వృత్తి విద్య, అప్పటి మండీ ఆలాపుండిపోయిన యంత్రాలు వగైరాలతో ఈ ఏడాది విద్యా సంవత్సరం మండి పునః ప్రారంభిస్తున్నారు. అందుకు ప్రభుత్వానా అనుమతించింది. ఈ కోర్సును టెక్నికల్ విద్యా [illegible] తుందని జాతీయుడు టెక్నికల్ [illegible] బడుతుందని తెలుస్తోంది.

బలహీన వర్గాలున్న ప్రాంతంలోనున్న ఈ ప్రభుత్వ రాంజీ హైస్కూలులో ఈకోర్సు వల్ల బలహీన వర్గాలకు కొరతయినా వేలు కల్గుతుందని భావిస్తున్నారు. ( ).

హనుమాన్ జంక్షన్ సమీపంలో గల కామవోలు రిక్రియేషన్ క్లబ్ ఆఫీసు యేషన్ సభ్యులకు 21 రిక్రియేషన్ కిండికేట్ బ్యాంక్ అందించింది. బ్యాంక్ మేనేజర్ శ్రీ యస్. రామరాజు నుండి చెక్ అందుకుంటున్న ఆఫీసు యేషన్ అధ్యక్షులు శ్రీ తాడి రంగయ్యప్పారావు.

కడపజిల్లాలో ప్రకృతివైపరీత్యాలు సహాయక చర్యలు

1982—83లో నైరుతి బుతు [redacted] రగా [redacted] దురదృష్టం [redacted] రాష్ట్రాన్ని [redacted] కడపజిల్లాకూడా గురి అయింది. సంభవించిన ప్రకృతి వైపరీత్యాల్లో 2 మంది మరణించగా [redacted] పశువులు ఆర్థిక నష్టాన్ని చింపజేసింది. అటు ప్రభుత్వరంగా [redacted] ఇటు ప్రయివేటు రంగాలలో [redacted] నష్టం వాటిల్లింది. కొన్ని ఇండ్లు పూర్తిగా కూలిపోగా మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. జిల్లా పాలనాయంత్రాంగం సత్వర చర్యలు గైకొన్నది.

గత సంవత్సరం నైరుతి బుతు పవనాల ప్రభావంవల్ల సాధారణ వర్షపాతం 375 మి.మీ. బదులుగా 76.2 శాతం అధికంగా 661.6మి.మీ. వర్షంపడింది. జూన్,జూలై, ఆగస్టు మరియు సెప్టెంబరు మాసాలలో వరసగా 58.3 మి.మీ 84.2 మి.మీ. 96.1 మిమీ. మరియు 136.9 మి.మీ. సాధారణ వర్షానికి బదులుగ 37.2మి.మీ. 95.6 మి.మీ. 204.6 మి.మీ. 324.2 మి.మీ.వర్షం పడి జిల్లాలో వర్షపాతం లెక్కలలో అతి వృష్టిగా చోటు చేసుకుంది.

జిల్లాలో ఆగస్టు, సెప్టెంబరు మరియు అక్టోబరు మాసాలలో పడిన అధిక వర్షం పడిన కారణంగా ముఖ్యంగా చేసు సమీప పైరు దెబ్బతిన్న పరిణామంగా రైతులకు నష్టం వాటిల్లడమే గాక ప్రజల రాకపోకలు శిథిలంలకు మరి కావలసి వచ్చింది కూడ. జిల్లా పాలనా యంత్రాంగం సమాయత్తమై తక్షణం సహాయక చర్యలు తీసుకోవడం జరిగింది. జిల్లాలో 2209 గుడిసెలు పూర్తిగా కూలిపోయాయి. 8642 గుడిసెలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పూర్తిగా దెబ్బతిన్న గుడిసెవాసులకు రెండు వందల మేరకు పాక్షికంగా దెబ్బతిన్నవారలకు75 రూపాయలు మేరకు సహాయంఅందించి ఆదుకోడం జరిగింది.

అధిక వర్షాల వల్ల ఇండ్లు కూలడం వల్ల 12మంది ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారి బంధువులకు రెండు వేల రూపాయల చొప్పున తక్షణం చెల్లించారు కూడ. నష్టపోయిన కుటుంబాల వారికి 75రూపాయల విలువగల వస్త్రాలు 13 కిలోల బియ్యం ఉచితంగా ఇచ్చారు. నష్టపోయిన వ్యక్తులకు ఎక్స్‌గ్రేషియో మరియు ఆహార ధాన్యాలు బట్టలకుగాను రు. 22.55 లక్షలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

పూర్తి గృహాలు కోల్పోయిన వారికి రు 250లు మేరకు 2209 గృహాలకు రు 552250లు కొంత భాగం దెబ్బతిన్న 8642 గృహాలకు 75 మేరకు రు 6,48,150లు దెబ్బతిన్న 10851 గృహ యజమానులకు ఒక్కొక్కరికి 10 కేజీల మేరకు 108కి క్వింటాళ్లబియ్యం గాను రు 2.17,020లు 10851 మందికి జత 75 రూపాయలుఖరీదుతో బట్టలిచ్చినందుకు రు 8,13,825లు మరణించిన 12 మందికి రు 2000ల మేరకు ఎక్స్‌గ్రేషియో చెల్లించినందుకు రు24000లు ఖర్చు చేయబడింది.

ప్రొద్దుటూరు, జమ్మలమడుగు కమలాపురం, కడప మరియు సిద్దవటం తాలూకాలలో 7606 హెక్టార్లలోపేరు బడిన వరి, పసుపు, వేరుసెనగ, పత్తి కొర్ర, అరికె మొదలగు మెట్ట పంటలలో పేయబడగా కుందు మరియు పెన్నానది పొంగి పారినందువల్ల 4330 హెక్టార్లలోని పంట దెబ్బతినింది. ఈ నష్టం రు86.31 లక్షలు ఉంటుందని అంచనా వేయబడింది. 15.55 మెట్రిక్‌టన్నుల అహార ఉత్పత్తికి నష్టం కలిగింది. ఈ నష్టాల నుండి రైతులను ఆదుకొనేందుకుగాను స్వల్పకాలిక ఋణ సహాయం క్రింద 35 లక్షలు రూపాయికి ఎరువులు మరియు మందుల సబ్సిడినిమిత్తం 12 లక్షల విధులు అవసరాన్నిగూర్చి ప్రభుత్వ అనుమతుకై పంపబడింది.

రు. 613 లక్షల విలువ గల్గిన ప్రజలకు నష్టం కల్గినట్లు అంచనాలేయబడింది. రోడ్లు భవనాల క్రింద 213 లక్షలు చిన్న నీటిపారుదల క్రింద రూ. 17.45 లక్షలు కాలనీలపై రు.2.03 లక్షలు పంచాయితీరాజ్ పనులకు 301 లక్షలు కాక మునిసిపాలిటీలలో 48.88 లక్షలు కె.సి. వాల్‌కు 24.90 లక్షలు ఆరోగ్య పారిశుద్ధ్యాలకు 0.50 లక్షలు టెక్నో స్టోర్సు గోదాంలకు రు 4.00 లక్షలు పశు సంపదపై రు 0.80 లక్షలు నష్టం వాటిల్లిందని అంచనా వేయబడింది.

రు. 32.08 లక్షల విలువగలిగిన సహాయ కార్యక్రమాలు ప్రభుత్వ ఆమోదాన్ని నిరీక్షించుచు ప్రారంభించేందుకు అనుమతి ఇవ్వబడింది. ప్రభుత్వం ఇప్పటి వరకు రు.4రలక్షలు నిధులు విడుదల చేయగా చురుకుగా పనులు చేపట్టడం జరిగింది.

—జి. గంగిరెడ్డి

కూచిపూడి నాట్యసదస్సు

(ఆంధ్రపత్రిక విశేషము)

ఏలూరు, జూన్ 8: శ్రీ సిద్ధేంద్ర సంగీత నాట్య కళాకేంద్రం, ఏలూరు, అఖిలభారత కూచిపూడి నాట్య కళామండలి, కూచిపూడి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఇక్కడ వై.ఎ.ఎం. హెచ్. ఎ. హాలులో కూచిపూడి నాట్య సదస్సు నిర్వహించబడింది. కళాకేంద్రం నవమ వార్షికోత్సవం సందర్భంగా ఈసదస్సు జరిగింది.

ఏలూరు సర్ సి. ఆర్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి.వి. త్రిమ్మయ్య అధ్యక్షత వహిస్తూ, నాట్యకళ ప్రజలకు అర్థమయ్యే రీతిలో వుండాలని, ప్రజా సమస్యలను తీసుకోవాలని అప్పుడే ఈ కళకు ప్రజాదరణ లభించగలదన్నారు.

అంబికా సంస్థల అధినేత శ్రీ ఆలపాటి రామచంద్రరావు ప్రముఖ్యఅతిథిగావిచ్చేశారు. భరతాచార్య శ్రీ గుడిమెట్ల క్రిష్ణ, భరత కళాప్రపూర్ణ శ్రీ కోరాడ నరసింహారావు కూచిపూడి నాట్యకళా అభివృద్ధి గురించి వివరించారు.

కూచిపూడి నాట్య పరిశోధకులు డా.చింతా రామనాథం ప్రసంగిస్తూ, కూచిపూడి నాట్యం, అతిప్రాచీన కాలం నుండి వుందని, శిద్ధేంద్ర యోగి ప్రచారం ఇచ్చారవిత్యారు. అందులో నుండే భరతనాట్యం అలయ నృత్యాలు ఉద్భవించినవన్నారు.

కేంద్రం స్థాపకులు శ్రీ వేదాంతం బ్రహ్మవాదశర్మ కూచిపూడి నాట్య పద్ధతులను ప్రదర్శన పూర్వకంగా వివరించారు.

సాయంత్రం శ్రీ వేదాంతం సీతారామ శాస్త్రి బృందం 'భామా కలాపం' కూచిపూడి యక్షగాన ప్రదర్శన జరిగింది.

నిజాంపట్నంలో లెజిస్లేటివ్ కౌన్సిల్ సభాసంఘం

